# పత్రికా ప్రకటన  తేది. 06.04.2018.

## రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలు చేసే పాత నేరస్థుడు మరియు దొంగ సొత్తు కలిగి ఉన్న నిందితులు అరెస్ట్

***సుమారు రూ.2.5 లక్షల విలువ చేసే బంగారం మరియు వెండి స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు మరియు ఇళ్ళ దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో ది.06.04.2018వ తేదిన విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు ఒన్‌టౌన్, శివాలయం విధిలో అనుమానంగా సంచరిస్తున్న పాత నేరస్థుడైన పిన్నబోయిన కోటేశ్వరరావు అలియాస్ కోటి (53) మరియు దొంగ సొత్తు కలిగి ఉన్న సొంటి వీరబాబు(29) అను వారిని అదుపులోనికి తీసుకొని విచారించడం జరిగింది.

<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) విజయవాడ సింగ్ నగర్‌కు చెందిన పిన్నబోయిన కోటేశ్వర రావు అలియాస్ కోటి(53)
2) విజయవాడ రూరల్ మండల్ తోట్లవల్లూరుకు చెందిన సొంటి వీరబాబు(29)

విచారణలో...పై నిందితులలో కోటేశ్వరరావు విజయవాడ సింగ్ నగర్ ప్రాంతము నకు చెందినవాడు చిన్న నాటి నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేసి తద్వారా వచ్చే సంపాదనతో తన చెడు వ్యసనాలు తీర్చుకొనవచ్చునని రాత్రి సమయంలో ఇళ్ళ దొంగతనాలు చేయుటకు పగటి సమయంలో రోడ్డుపై తిరుగుచూ, తాళాలు వేసి ఉన్న ఇళ్లను నిశితంగా గమనించి ఇళ్ళ తాళాలు పగలగొట్టి, లోపలికి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటాడు పిన్నబోయిన కోటేశ్వరరావు పై చిన్న తనం నుండి దొంగతనాలు చేసేవాడు. కోటేశ్వరరావు పై గతంలో విజయవాడ పరిధిలో గవర్నర్‌పేట, సత్యన్నారాయణపురం, అజిత్‌సింగ్ నగర్, భవానిపురం మరియు నున్న, కంకిపాడు పోలీస్‌స్టేషన్లతో పాడు కృష్ణాజిల్లా మరియు గుంటూరు జిల్లాలో కూడా దొంగతనం కేసులు కలవు. కోటేశ్వరరావు పై అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ నందు కే.డి షీటు కలదు ఇతనిపై సుమారు 25 చోరీ కేసులు ఉన్నాయి. కోటేశ్వరరావు బెయిల్‌పై గత సంవత్సరం అక్టోబర్ నెలలో బయటకు వచ్చినాడు.

బెయిల్‌పై బయటకు వచ్చిన కోటేశ్వరరావు తెలికగా డబ్బులు సంపాదించాలని తన పాత ప్రవృత్తిన మానక మరలా దొంగతనాలు చేసి తన వ్యసనాల తీర్చుకోవచ్చునని ఈ క్రమంలో రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలు చెయ్యాలని విజయవాడ పరిధిలో గతంలో పలు కేసులు ఉండటం మరియు పోలీస్ వారి నిఘా ఎక్కువగా ఉంటుందని భావించి రూరల్ ప్రాంతం తనకు అనుకూలంగా ఉంటుందని ఉయ్యూరు టౌన్ పరిధిలో తన తాత్కాలిక నివాసం ఏర్పరచుకుని ఉయ్యూరు లోని ఊరానగర్-1, వెంకటాపురం కాలనీలో-1 మరియు కాటూరు రోడ్డులో-1 ఈ విధంగా ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ మొత్తం-3 నేరాలు చేసినాడు.

ఒక మహిళాతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ వారు అరెస్ట్ చేసి జైలుకు పంపగా కోటేశ్వరరావు జైలుల ఉన్న సయంలో తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో ముద్దాయి అయిన సొంటి వీరబాబు జైలుకు రావటం వీరిద్దరి మధ్య స్నేహం పెరగటం కొద్ది రోజులకి సొటి వీరబుబు బెయిల్‌పై బయటకు వెళ్ళటం మరీ కొద్ది రోజులకి కోటేశ్వరరావు బెయిల్‌పై బయటకు వచ్చి వీరబాబును ఫోన్ ద్వారా సంప్రదించగా వీరబాబు ఉయ్యూరు నందు ఉంటున్నాట్లు ఏమైనా సహాయం కావాలంటే కలవమని చెప్పడంతో విజయవాడ పరిధిలో గతంలో పలు కేసులు ఉండటం మరియు పోలీస్ వారి నిఘా ఎక్కువగా ఉంటుందని ఉయ్యూరులో ఐతే అనుకూలంగా ఉంటుదని ఏదైనా పని చేసుకుంటాను అని వీరబాబును నమ్మించి ఉయ్యూరు వెళ్ళి అద్దెకు ఇల్లు తీసుకుని ఉయ్యూరులో పని చేసుకుంటునట్లు ఉంటూ పగటి సమయంలో రోడ్డుపై తిరుగుచూ తాళాలు వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకుని నేరాలకు పాల్పడ్డాడు ఆ నేరాలలో దొంగిలించిన కొంత సొత్తును వీరబాబు వద్ద పెట్టి నాడు.

ఈ నేపధ్యంలో ది.06.04.2018న విజయవాడ, సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు నిందితులను ఒన్‌టౌన్, శివాలయం వీధిలో అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2.5 లక్షల విలువగల 80 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండి మరియు రూ.20 వేలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--